# సహకార విద్యుత్ సరఫరా సంఘం, లిమిటెడ్ ,సిరిసిల్ల

(రి.నెం.748/టి.డి)

సిరిసిల్ల-505 301(రాజన్న సిరిసిల్ల జిల్లా)

దరఖాస్తుదారుని సంఖ్య: 18/ 11-10-2024

దరఖాస్తుదారుని పేరు మరియు వివరాలు : శ్రీ L. రమణ, MLC గారు.

విషయము : ప్రస్తుతం విద్యుత్ టారిఫ్ కుటీర పరిశ్రమలో చేనేత పవర్లూంల 4వ కేటగిరిలో 10 హెచ్.పి.ల నుండి 20-25 హెచ్.పి.ల వరకు పెంచుట గురించి

సమస్య - సలహా

| క్ర.సం | విషయము | వివరణ |
|---|---|---|
| 1 | మా మనవి ఏమనగా, మేము సిరిసిల్ల పద్మశాలి కులమునకు చెందిన వారు తెలంగాణలో యున్న పద్మశాలియులు 40% మంది ప్రజలు సిరిసిల్లా జిల్లాలో నివసించుచున్నారు. వారి కుల వృత్తి అయిన చేనేత-పవర్ లూం రంగంలో పని చేసుకుంటూ, జీవనోపాధి పొందుచున్నారు. సిరిసిల్లా జిల్లాలో 25,494 పవర్లూంలు, మిగితా తెలంగాణ అన్నీ జిల్లాలో కలిసి 10,394 పవర్లూమ్స్ కలవు. మా యొక్క జీవనోపాధి కడు పేదరికంలో నడుస్తున్నది. సిరిసిల్ల పట్టణములో 1999 నుండి ఇప్పటి వరకు 386 మంది చేనేత, పవర్లూం కార్మికులు ఆకలి చావులతో చనిపోయినారు. మరియు ఇతర జిల్లాలో సుమారు 30 మంది వరకు చేనేత-పవర్ లూం కార్మికులు చనిపోయినారు. ప్రస్తుతం ప్రభుత్వం విద్యుత్ను 4వ కేటగిరి క్రింద 10 హెచ్.పి.ల వరకు సబ్సిడి కూడా వర్తింప జేస్తున్నది. కాని ప్రస్తుతం చేనేత-పవర్లూం కార్మికుల పరిస్థితి దయనీయ స్థితిలో ఉన్నది. కనుక వారి యొక్క జీవనోపాధి మెరుగుపర్చుట కొరకై ప్రభుత్వం ప్రయత్నం చేయగా, తెలిసినది ఏమనగా వారికి ప్రస్తుతం ఇస్తున్న సబ్సిడితో కూడిని 10 హెచ్.పి.ల విద్యుత్ సరిపోవడం లేదు. కనుక సబ్సిడితో కూడిన విద్యుత్ 4వ కేటగిరి క్రింద 20 25 హెచ్.పి.ల వరకు ప్రభుత్వం ఇచ్చినచో, వారి యొక్క జీవనోపాధి మెరుగు పడే అవకాశము కలదు. ప్రస్తుతము ప్రభుత్వ పరిశీలనలో ఉన్నది. కనుక మీరు కూడా సబ్సిడితో కూడిన విద్యుత్ 20-25 హెచ్.పి.ల వరకు విద్యుత్ సబ్సిడి అందించ గలరని మా యొక్క మనవి.<br>* మా యొక్క వ్యాపారం ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు నెల ఒక్కంటికి 6,50,00,000/- రూ॥ల వరకు జి.ఎస్.టి. చెల్లిస్తున్నాము | గౌరవ తెలంగాణ విద్యుత్ నియంత్రణ మండలి వారు ప్రతి సంవత్సరం విద్యుత్ రిటైల్ సరఫరా ధరలు మరియు దానికి సంబంధించిన కేటగిరీల వారిగా నియమ నిబంధనలు జారీ చేయుదురు. అట్టి నియమ నిబంధనల ప్రకారం విద్యుత్ వినియోగదారులకు సర్వీసులు కేటాయించడం జరుగుతుంది. ఇట్టి విషయంలో తదుపరి గౌరవ తెలంగాణ విద్యుత్ నియంత్రణ మండలి వారు ఏమైనా ఆదేశాలు జారీ చేసినచో అట్టి ఆదేశాల ప్రకారం 4వ కేటగిరికి సంబంధించిన లోడు పరిమితిని పెంచుతూ ఆదేశాలు జారీ చేసినచో , అట్టి ఆదేశాలు అమలుచేస్తాం |

పరిపాలనా సంచాలకులు 19/10/24

సెస్ లి॥ సిరిసిల్ల